16-03-2025
ఆదివారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 176 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB
జయభేరి

## సంచలన నిర్ణయాలకు తెరలేపిన డొనాల్డ్ ట్రంప్

■ 41 దేశాల పౌరులు అగ్రరాజ్యంలోకి రాకుండా త్వరలో ప్రయాణ ఆంక్షలు




✍ జయభేరి, న్యూ డిల్లీ, మార్చి 15 :

రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ తన పాలన ఎలా ఉంటుందో మరోసారి ప్రపంచ దేశాలకు తెలియజేస్తున్నారు. అమెరికాను మళ్లీ ప్రపంచంలోనే నంబర్ వన్‌గా చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతన్నారు. ఈ క్రమంలో సంచలన నిర్ణయాలు తీసుకుంటూ ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రెండు నెలల వ్యవధిలోనే వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగించారు. పలు దేశాలపై భారీ స్థాయిలో టారిఫ్‌లు విధించారు. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న

...మిగతాది 2 లో

## త్వరలోనే భూమ్మీద అడుగుపెట్టబోతున్న భారత వ్యోమగామి సునీత విలియమ్స్



✍ జయభేరి, వాషింగ్టన్, మార్చి 15 :

అంతరిక్షంలో చిక్కుకుపోయిన భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీత విలియమ్స్ త్వరలోనే భూమ్మీద అడుగుపెట్టనున్నారు. నాసాస్పేస్ ఎక్స్‌లు కలిసి చేపట్టిన క్రూ 10 మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగామిలతో కూడిన ఫాల్కన్9 రాకట్ ఈరోజు ఉదయం 4.33 నిమిషాలకు కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి నింగిలోకి దూసుకెళ్లింది. 2024 జూన్‌లో సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్, నిక్ హేగ్, అలెగ్జాండర్ గోర్బునోవ్ మిషన్ క్రూ9 మిషన్‌లో భాగంగా బోయింగ్ స్టార్‌లైనర్ రాకెట్ ద్వారా

...మిగతాది 2 లో

## రాములమ్మ దూకుడు షురూ



✍ జయభేరి, హైదరాబాద్, మార్చి 15:

రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు వుండరు. ప్రస్తుత రాజకీయాల్లో ఎవరు, ఎప్పుడు ఏ పార్టీ వైపు మారుతారో చెప్పడం కష్టమే. అలా ఉన్నాయి రాజకీయాలు కూడా. కేవలం తెలుగు రాష్ట్రాలకు మాత్రమే పరిమితం కాలేదు. దేశవ్యాప్తంగా ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. కాకపోతే తెలంగాణలో రాజకీయాలు

...మిగతాది 2 లో

సీనియర్లమని, పదేళ్లు మంత్రులుగా చేసినమని చెప్పుకునేవాళ్లు గవర్నర్ ప్రసంగాన్ని తప్పుబట్టారు. వాళ్లు వారి అజ్ఞానాన్నే తమ విజ్ఞానమని అనుకుంటున్నారు. మంత్రివర్గం ఆమోదం పొందిన అంశాలనే గవర్నర్ తమ ప్రసంగంలో వినిపించారు.



# భూమి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం

■ బీఆర్ఎస్ కు గవర్నర్ పై గౌరవం వుండదు

■ శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

✍ జయభేరి, హైదరాబాద్ :

భారత రాజ్యాంగ స్ఫూర్తితోనే మనమా వ్యవస్థలను నడుపుతున్నాం. 2022 బడ్జెట్ సమావేశాల్లో గత ప్రభుత్వం గవర్నర్ ప్రసంగం లేకుండానే సమావేశాలు నిర్వహించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం అయన శాసనసభలో మాట్లాడారు. మహిళా గవర్నర్ ను అవమానించేలా వ్యవహరించారు. కానీ మా ప్రభుత్వం ఏర్పడిన తరువాత వ్యవస్థలను సంస్థలను గౌరవించుకుంటూ ముందుకు వెళుతున్నాం. సీనియర్లమని, పదేళ్లు మంత్రులుగా చేసినమని చెప్పుకునేవాళ్లు గవర్నర్ ప్రసంగాన్ని తప్పుబట్టారు. వాళ్లు వారి అజ్ఞానాన్నే తమ విజ్ఞానమని అనుకుంటున్నారు. మంత్రివర్గం ఆమోదం పొందిన అంశాలనే గవర్నర్ తమ ప్రసంగంలో వినిపించారు. ఎలక్షన్ మేనిఫెస్టోలోని అంశాలను ప్రభుత్వంలో అమలు చేస్తున్నాం. మేం అమలు చేసే వాటినే మంత్రివర్గం ఆమోదించి గవర్నర్ ప్రసంగంలో పొందుపరిచాం. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే... గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా ఉండదు. పదేళ్లు పాలించినవారు మంత్రివర్గం ఆమోదం లేకుండానే గవర్నర్ ప్రసంగంలో పొందుపరిచారా? వాళ్లకు గవర్నర్ పై గౌరవం లేకనే మహిళను అవమానించారు. ఇది ప్రజా ప్రభుత్వం.. మేం రాజ్యాంగబద్ధంగా వ్యవస్థను గౌరవిస్తాం. సభ్యులు ప్రస్తావించిన అంశాలన్నీ దృష్టిలో పెట్టుకుంటాం. వారి సూచనలు తీసుకునేందుకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. పదేళ్ల విధ్వంసం,

...మిగతాది 2 లో



## హిందీ భాష వద్దు కానీ డబ్బులు కావాలా..?

✍ జయభేరి, విజయవాడ, మార్చి 15:

ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు తమిళనాడులో ప్రస్తుతం సంచలనంగా మారాయి. పవన్ వ్యాఖ్యల నేపథ్యంలో హిందీ భాషా వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది. డీఎంకే, కేంద్ర ప్రభుత్వాల మధ్య హిందీ వివాదం చెలరేగుతున్న వేళ జనసేన ఆవిర్భావ సభలో తమిళ భాష గురించి పవన్ వ్యాఖ్యలు తమిళనాడులో మంట పుట్టిస్తున్నాయి. తమిళ నాయకులు బాలీవుడ్ నుంచి డబ్బు కోరుకుంటున్నారు కానీ హిందీని అంగీకరించడానికి నిరాకరిస్తున్నారని పవన్ కల్యాణ్ అన్నారు. "తమిళ నాయకులు ఆర్థిక లాభాల కోసం తమిళ సినిమాలను హిందీలోకి డబ్ చేయడానికి అనుమతిస్తారు కానీ భాషను వ్యతిరేకిస్తారు" అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. దేశ సమగ్రత కోసం భారత్ కు తమిళంతో సహా అన్ని భాషలు అవసరమని అన్నారు. "తమిళనాడు ప్రజలు హిందీ విధించడాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇది నన్ను ఆశ్చర్యపరుస్తుంది. వారు హిందీని కోరుకోకపోతే ఆర్థిక లాభాల కోసం తమిళ చిత్రాలను హిందీలో ఎందుకు డబ్ చేస్తారు? వారు బాలీవుడ్ నుంచి డబ్బుకోరుకుంటున్నారు కానీ హిందీని అంగీకరించడానికి నిరాకరిస్తారు. ఇది ఏ రకంగా న్యాయం?" అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్,

...మిగతాది 2 లో

## తెలంగాణ గీతాన్ని ఆంధ్రా మ్యూజిక్ డైరెక్టర్ తో రూపొందించారు

■ శాసనమండలిలో ఎమ్మెల్సీ కవిత


✍ జయభేరి, హైదరాబాద్:

జయహే జయహే తెలంగాణ గీతం పై ఆంధ్ర మ్యూజిక్ డైరెక్టర్ తో పాట రూపొందించడం ఎవరికి అర్థం కాని విషయం. మన దగ్గర మ్యూజిక్ డైరెక్టర్ లేనట్టు ఆంధ్రవారితో రూపొందించడం సోషల్ మీడియాలో అభ్యంతరం వ్యక్తం అవుతోందని ఎమ్మెల్సీ కవిత అల




త్వం నిర్వహించాలి. 2కోట్ల 64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది అన్నారు ఇది ఖచ్చితంగా కాళేశ్వరం ప్రాజెక్టు, బీఆర్ఎస్ పాలన వల్లనే జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని విస్మరిస్తున్నది. కాళేశ్వరం ద్వారా ప్రతి చెరువును నింపినం. 20 వేల కోట్ల రుణమాఫీ చేసాం అన్నారు ఎన్నికల ముందు ప్రతి రైతుకు 2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారు.

...మిగతాది 2 లో




నేడు SHINE U AXIS CHIT FUND(Pvt Ltd)లో చేరండి
అధిక వడ్డీ నుండి విముక్తి పొందండి
NO AUCTION -only commitment Chits
we give Pvt chits 5 Lakhs chits/ 10 Lakhs chits/ 25 Lakhs Chit/ 50 Lakhs Chits (cheque and promissory note) Govt Employees/ Pvt employees/ Business people's own house in Hyderabad
చిట్స్ పేమెంట్ బిజినెస్ వారు రోజువారీ చెల్లింపు చేసే అవకాశం ఉంది
Chits Payment Business people's possibility to make daily payment
హైదరాబాద్ లో సొంత ఇల్లు ఉన్నా కంపెనీ వారికి/ వ్యాపారస్తులకు/ ప్రభుత్వ ఉద్యోగులు/ ప్రైవేట్ ఉద్యోగులు వారికి ష్యూరిటీ లేకుండా (చెక్కులు మరియు ప్రామిసరీ నోట్ పై) 5 లక్షల చిట్స్/ 10 లక్షల చిట్స్/ 25 లక్షల చిట్స్/ 50 లక్షల చిట్స్ ఇవ్వబడును
9848962799



## సోషల్ మీడియా వేదికగా అసభ్య పదజాలం

2 లో

## రూ. 1000 గిఫ్ట్.. 51 లక్షల మోసం

2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## భూమి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం

నియంతృత్వాన్ని పారద్రోలి ప్రజలు మార్పును కోరుకున్నారు... అందుకే ప్రజల ఆశీర్వాదంతో మేం ఇక్కడ ఉన్నాం. తెలంగాణ ప్రజలు 70 శాతం వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసమే గతంలో తెలంగాణలో పోరాటాలు జరిగాయి. భూమి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం. రైతులకు రూ.20624 కోట్లు రుణమాఫీ చేసిన చరిత్ర మా ప్రభుత్వానిది. రైతులు ఆత్మగౌరవంతో బ్రతికేలా చేసిన ఘనత మా ప్రభుత్వానిది. ఎన్నికలను అడ్డు పెట్టుకుని ఆనాటి ప్రభుత్వం రైతు బంధు ఎగ్గొడితే. మేం అధికారంలోకి వచ్చిన మొదటి మూడు నెలల్లో రూ. 7625 కోట్లు రైతు బంధు రైతుల ఖాతాల్లో వేసింది మా ప్రభుత్వమని అన్నారు. రైతు భరోసాను రూ. 12 వేలకు పెంచిన ఘనత మా ప్రభుత్వానిది. భూమిలేని నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 12 వేలు అందిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం వ్యాపార సంస్థ కాదని ఆనాటి ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయలేదు. వరి వేస్తే ఉరే అని మాట్లాడారు. కానీ మేం ధాన్యం కొనుగోలు చేసి రూ.1206 కోట్లు సన్న వడ్లకు బోనస్ అందించాం. కాళేశ్వరం లేకుండానే రైతులు 1 కోటి 56 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యం పండించారు. రైతు కమిషన్ ఏర్పాటు చేసి రైతుల సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాం. పోరాటాలు చేశామని చెప్పుకునే వారు ఆనాడు చంద్రబాబుకు మోకరిల్లి 299 టీఎంసీలు చాలని సంతకం పెట్టి తెలంగాణకు శాశ్వత మరణ శాసనం రాసింది వాళ్లు కాదా? మేం అధికారంలోకి రాగానే కేంద్రంను కలిసి నీళ్ల కోసం కొట్లాడాం. వైస్ ఆశీర్వాదంతో కేంద్ర మంత్రి అయిన కెసీఆర్ పోతిరెడ్డిపాడు పొక్కను పెద్దది చేస్తుంటే చూస్తూ ఊరుకున్నది నిజం కాదా. తెలంగాణ జిల్లాలను వలస జిల్లాలుగా మార్చి రైతులను పొట్టన పెట్టుకుంది వీళ్లు కాదా . ఆనాడు వీళ్లు సహకరించకపోతే పోతిరెడ్డి పాడు పొక్క పెద్దదయ్యేదా అని అన్నారు. కెసిఆర్ కాంట్రాక్టర్లు ఇచ్చిన కమీషన్ల కోసం కక్కుర్తి పడి జూరాలను రెండు టీఎంసీ ల నుంచి ఒక టీఎంసీకి తగ్గించి... నీళ్లను శ్రీశైలంకి పంపించడం వల్ల ప్రాజెక్టును పూర్తి చేసినా నీళ్లు ఇవ్వలేని పరిస్థితి దాపురించింది. ఎస్ఎల్బీసీని నాలుగేళ్లల్లో పూర్తి చేయాల్సింది పదేళ్లయినా పూర్తి చేయకుండా నల్లగొండకు అన్యాయం చేసింది నిజం కాదా. ఇవాళ జరిగిన ఎస్ఎల్బీసీ ప్రమాదానికి, ఎనిమిది మంది చావుకు కారణం మీరు కాదా. కృష్ణా పరివాహక ప్రాంతంలో పదేళ్లలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను ఎందుకు పూర్తిచేయలేదు. మా ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి వస్తుందని ఇవాళ సభ నుంచి వెళ్లిపోయారు. 15 నెలల్లో కెసిఆర్ సభకు కేవలం రెండుసార్లు మాత్రమే వచ్చారు. ప్రభుత్వ జీతభత్యాలు తీసుకుని ప్రజలను వారి కర్మకు వదిలేసిన నాయకుడు కెసిఆర్. ఎస్ఎల్బీసీ, డిండి పూర్తి చేసి ఉంటే నల్లగొండ కష్టాలు తీరేది కదా. కెసిఆర్ ఏ రోజు వస్తే ఆరోజు కృష్ణా జలాలపై చర్చ పెడదాం. లెక్కలతో సహా నిరూపించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. మాది తప్పయితే బీఆర్ఎస్ నాయకులకు నేను క్షమాపణ చెపదానికి సిద్ధం. ఈ సవాలుకు కెసిఆర్ సిద్ధమా చెప్పాలన అన్నారు. రోజుకు 10 టీఎంసీలు తరలించుకుపోయే ప్రాజెక్టులు పక్క రాష్ట్రం నిర్మిస్తుంటే కెసిఆర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. ఒక సామాన్య రైతు గ్రీన్ ట్రిబ్యునల్ కు వెళితే_ _ _ విధి లేని పరిస్థితుల్లో ఆనాటి ప్రభుత్వం ఇంప్లీడ్ అయింది. రోజమ్మ రొయ్యల పులుసు తిని విశ్వాసం చూపిన కెసిఆర్... రాజకీయ భిక్ష పెట్టిన పాలమూరును పడావు పెట్టారని అన్నారు.

## హిందీ భాష వద్దు కానీ..

బీహార్ వంటి హిందీ మాట్లాడే రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులను స్వాగతించి భాషను తిరస్కరించడం అన్యాయమని పవన్ కళ్యాణ్ తేల్చి చెప్పారు. ఈ వైరుధ్యం ఎందుకు.. ఈ మనస్తత్వం మారకూడదా అంటూ పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. హర్యానా, యూపీ, బీహార్, పశ్చిమ బెంగాల్ నుంచి వలస కార్మికులకు తమిళనాడు నిలయంగా ఉంది. ఓ సర్వే ప్రకారం లక్షల మంది ఇక్కడికి వలస వచ్చినట్లు తెలిసింది. త్రిభాషా విధానంపై తమిళనాడు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో పవన్ కళ్యాణ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. తమిళనాడు జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడానికి నిరాకరించిందని పేర్కొంటూ.. తమిళనాడు సమగ్ర శిక్ష పథకానికి ఉద్దేశించిన రూ.2,152 కోట్లను నిలిపివేసిన తర్వాత వివాదం మరింత తీవ్రమైంది. తమిళనాడు చాలా కాలంగా త్రిభాషా విధానాన్ని రాష్ట్రంపై హిందీని రుద్దే ప్రయత్నంగా చూస్తోంది. అయితే కేంద్రం ఈ విధానాన్ని యువతకు అన్ని ప్రాంతాలలో ఉపాధి లభించేలా చూడాలని లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొంది. పవన్ కళ్యాణ్ పై డీఎంకే ఆగ్రహం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై డీఎంకే ఆగ్రహం వ్యక్తం చేసింది. తమిళనాడు ఎల్లప్పుడూ ద్విభాషా విధానాన్ని అనుసరిస్తుందని.. తమిళం, ఇంగ్లీషును పాఠశాలల్లో బోధిస్తున్నామని.. పవన్ కళ్యాణ్ పుట్టకముందే ఒక బిల్లు ఆమోదించబడిందని డీఎంకే నాయకుడు టీకేఎస్ ఎలంగోవన్ అన్నారు. "మేము 1938 నుంచి హిందీని వ్యతిరేకిస్తున్నాం.. నటులు కాదు.. విద్యా నిపుణుల సలహాలు సూచనలు తీసుకుని తమిళనాడు ఎల్లప్పుడూ ద్విభాషా సూత్రాన్ని అనుసరించేలా రాష్ట్రంలో చట్టాన్ని ఆమోదించాం.. పవన్ కళ్యాణ్ పుట్టకముందే 1968లో ఈ బిల్లు ఆమోదించబడింది. తమిళనాడు రాజకీయాలు పవన్ కు తెలియవు" అని ఎలంగోవన్ అన్నారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను డీఎంకే ప్రతినిధి సయ్యద్ హాఫీజుల్లా తోసిపుచ్చారు. తమిళనాడు వైఖరిని ఆయన అర్థం చేసుకోలేదని వ్యాఖ్యానించారు. తమిళనాడులోని నాయకులు ఎప్పుడూ హిందీ లేదా మరే ఇతర భాష నేర్చుకోవడాన్ని వ్యతిరేకించలేదని.. తమిళ ప్రజలపై హిందీ లేదా మరే ఇతర భాషనైనా రుద్దడాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామన్నారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై నటుడు ప్రకాష్ రాజ్ కూడా స్పందించారు. హిందీని మాపై రుద్దకండని చెప్పడం.. మరొక భాషను ద్వేషించడంతో సమానం కాదన్నారు. తమిళ నాయకులు మాతృభాషను, సాంస్కృతిక గుర్తింపును కాపాడుకోవడం గురించి ప్రయత్నించడం గర్వంగా ఉందన్నారు.

## తెలంగాణ గీతాన్ని ఆంధ్రా మ్యూజిక్

ఇప్పటికి అప్పు తీరక సంపూర్ణ రుణమాఫీ జరగక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. 500 బోనస్ ఇచ్చామని అన్నారు ఎక్కడికి పోయిన ప్రతి రైతు బోనస్ మీద మాట్లాడాలని నా దృష్టికి తెస్తున్నారు. నాగార్జున సాగర్ ఎందుకు స్వాధీనం చేసుకోలేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. పెట్టుబడులపై శ్వేత పత్రం రిలీజ్ చేయాలి. ఎల్ఆర్ఎస్ కట్టవద్దని చెప్పి ఇప్పుడు ఎల్ఆర్ఎస్ కట్టమని చెబుతున్నారు మరోవైపు హైడ్రా తో విధ్వంసం చేస్తున్నారు.. బడ్జెట్ సమావేశాలు సమయం పెంచాలి. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో పాల్గొనలేదు కావున తెలంగాణ ప్రజల మనోభావాలను అనుగుణంగా నడ్చుకోవడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మైనార్టీ లకు మంత్రులు ఉండేవారు ఈ క్యాబినేట్ లో ఎవరు లేకపోవడం బాధాకరమని అన్నారు.

## త్వరలోనే భూమ్మీద అడుగు..

అంతరిక్షంలోకి వెళ్లారు. అయితే వీళ్లు వెళ్లిన రాకెట్ లో సాంకేతిక సమస్య తలెత్తడంతో_ _ _ నిక్ హేగ్, అలెగ్జాండర్ గోర్బోవ్ లు తిరిగి భూమి మీదకు వచ్చారు. కానీ, సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్ అక్కడే ఉండిపోయారు. దాదాపు 9 నెలలుగా అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌లోనే ఉంటున్నారు. అమెరికాలో రెండోసారి అధికారంలోకి రాగానే సునీతా, బచ్‌ని వెన్కక్కి తీసుకురావాలని నాసా స్పేస్‌ఎక్స్‌ను ఆదేశించారు. మూడు రోజుల క్రితమే క్రూ 10 మిషన్‌కు ఏర్పాట్లు చేశారు. దీంతో, సునీత, బచ్ మరో వారం రోజుల్లో భేమి మీదకు వచ్చే అవకాశం ఉంది.

## సంచలన నిర్ణయాలకు తెర..

వలసదారులను స్వదేశాలకు సాగనంపారు. అమెరికా వీసా నిబంధనల్లో మార్పులు వంటి సంచలన నిర్ణయాలకు తెరలేపిన డొనాల్డ్ ట్రంప్.. ఇప్పుడు మరో కీలక నిర్ణయానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. పలు దేశాలపై ట్రావెల్ బ్యాన్ విధించే అంశాన్ని ట్రంప్ సర్కారు పరిశీలిస్తున్నట్లు తెలిసింది. 41 దేశాల పౌరులు అగ్రరాజ్యంలోకి రాకుండా త్వరలో ప్రయాణ ఆంక్షలు జారీ చేయనున్నట్లు సమాచారం. ఈ 41 దేశాలను మూడు గ్రూపులుగా విభజించి.. ఆయా దేశాలపై ప్రయాణ పరిమితులను విధించనునట్లు తెలిసింది. మొదటి గ్రూప్‌లో అఫ్గానిస్థాన్, ఇరాన్, సిరియా, క్యూబా, ఉత్తరకొరియా వంటి పది దేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దేశాల పౌరులకు వీసాల జారీ పూర్తిగా నిలిపివేయనున్నారు. ఇక, రెండో గ్రూప్‌లో ఇరిట్రియా, హైతీ, లావోస్, మయన్మార్, దక్షిణ సూడాన్ దేశాలున్నాయి. ఈ దేశాలపై పాక్షిక ఆంక్షలు అమలు చేయనున్నారు. ఈ దేశాలకు చెందిన పౌరులకు పర్యాటక, విద్యార్థి వీసాల వంటివి జారీ చేయకూడదని భావిస్తున్నారు. అయితే వీటికి కొన్ని మినహాయింపులు కల్పించే అవకాశాలున్నాయి. మూడో గ్రూప్‌లో పాకిస్థాన్, భూటాన్ సహా మొత్తం 26 దేశాలు ఉన్నట్లు తెలిసింది. ఈ దేశాలు తమ భద్రతా తనిఖీలను మెరుగుపరుచుకునేందుకు 60 రోజుల గడువు ఇస్తారు. ఆ సమయంలో లోపాలన పరిష్కరించుకోవచ్చు. ఒక వేళ ఇచ్చిన గడువులోపు ఆ దేశాలు ఆ ప్రయత్నాలు చేయడంలో విఫలం అయితే.. అక్కడి పౌరులకు వీసా జారీని పాక్షికంగా నిలిపివేసే అవకాశం ఉంటుంది. ఈ మేరకు అమెరికా మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి.

# సోషల్ మీడియా వేదికగా అసభ్య పదజాలం

**నేను చదువుకున్నాం మాట్లాడే హక్కు మాకుంది అంటూనే సోషల్ మీడియా వేదిక మీద అసభ్య పదజాలంతో కామెంట్లు చేయడం ప్రస్తుత సమాజంలో మనం చూస్తూ ఉన్నాం. ఇలాంటి అసభ్య పదజాలం సభ్యత సంస్కారం లేని వాళ్ళే చేస్తారా!? అంటే అది ఒక ప్రశ్నగానే మిగిలిపోతుంది. ఇది అంశంపై జయభేరి సీనియర్ జర్నలిస్ట్ కడారి శ్రీనివాస్ సమగ్ర వివరణ..**




✍ జయభేరి, హైదరాబాద్ :

సోషల్ మీడియాలో అసభ్య పదజాలం రోజురోజుకు శృతి మించిపోతుంది. మాటల్లో చెప్పలేని రాతల్లో రాసి చూపిస్తున్నామంటూ విజ్ఞానం కలిగిన వాళ్ళే వివేకం తప్పి ప్రవర్తించే ప్రవర్తన సాటి మానవులకు సిగ్గు తెచ్చేలా కనిపిస్తుంది. దీనికి ప్రధాన కారణం సోషల్ మీడియాలో విచ్చల విడితనం పెరిగిపోవడం. వీడియోలు చేసేవాళ్లు అంతకే ఉన్నారు, కామెంట్లు పెట్టేవాళ్లు అంతకే ఉన్నారు అని అనడంలో ఎలాంటి సందేహం లేదు.

**వాస్తవానికి ఒక విషయాన్ని చెప్పడంలో విజ్ఞత కలిగిన వ్యక్తులు చేసే వీడియోలు తమ అభిప్రాయాన్ని చెబుతున్నప్పటికీ అవి నచ్చని వాళ్లు చేస్తున్న కామెంట్లు హద్దూపద్దు లేకుండా అయిపోతున్నాయి.. కొన్ని కొన్ని సందర్భాల్లో పోలీస్ కేసులను కూడా మనం చూస్తున్నాం.. ఇలాంటి సందర్భంలో సోషల్ మీడియాలో కామెంట్లు పెడితే మేము దొరకము, మమ్ముల ఎవరు పట్టించుకోరు? అని అనుకోవడంలో ఉన్న అవివేకం మరెందులో ఉండదనేది నా అభిప్రాయం. సభ్య సమాజం సిగ్గుపడేలా చదువుకున్న చదువు సంస్కారం నేర్పిన వాటిని మరిచి తమకు ఇష్టం వచ్చినట్టుగా పెట్టే కామెంట్లలో పెట్టడం, అక్కడ ఆడ మగ తేడా లేకుండా చేసే కామెంట్లను నియంత్రించే బాధ్యత కచ్చితంగా ప్రభుత్వాలు తీసుకోవాలి...**

**విచ్చలవిడితనంగా పెట్టిన ఒక్క కామెంట్ ద్వారా ఎన్నో జీవితాలు అతలాకుతలం అయిపోతున్నాయి. సోషల్ మీడియాలో పెట్టిన ఒక్క చిన్న కామెంట్ ద్వారా వీడియో చేసిన వ్యక్తుల జీవితాలపై ప్రభావం పడి కుటుంబ వ్యవస్థ పూర్తిగా నీరుగారి పోతుంది.**

**అంటే వీడియో చేసే వాళ్లకు ఇది వర్తించదా అంటే.. వాళ్ల వైపు నుంచి కూడా ఆలోచించాలి. తమకు నచ్చినట్టుగా ఉండడానికి ప్రతి మనిషికి రాజ్యాంగం హక్కు కల్పించినప్పటికీ దానిని సోషల్ మీడియాలో ప్రతిదీ పోస్టు చేయడం ద్వారా అనేకమంది అల్లరి మూకలు వారి వారి ఆలోచన విధానం పట్టి పెట్టే కామెంట్లు ఆ వ్యక్తి జీవితం పై చెంపపెట్టుగా మారుతుంది. ఈ మధ్యకాలంలో అనేక సందర్భాల్లో సోషల్ మీడియాలో వచ్చే కామెంట్లను పరిశీలిస్తే ఒక్కొక్కసారి చదివిన వాళ్లకే నిద్ర పట్టక ఆవేశానికి లోన య్యే పరిస్థితి కూడా ఏర్పడుతుంది.**

నేటి ఆధునిక జీవన విధానంలో సెల్‌ఫోన్ లేని వ్యక్తి ఎవ్వరు కూడా లేరు. ఇలా ఫోన్ ద్వారా చిన్న పెద్ద తేడా లేకుండా చూసే వీడియోల ద్వారా పిల్లలు కూడా చెడిపోయే విధానాన్ని ఈ మధ్యకాలంలో వచ్చిన సినిమాలో కూడా బాగా చూపించారు. సోషల్ మీడియాలో వచ్చిన వీడియోల ప్రభావం వల్ల పిల్లల్లో కూడా మానసిక అంగవైకల్యం ఏర్పడుతూ ఇతరుల పట్ల ఎలా ప్రవర్తించాలో కూడా తెలియకుండా బూతులతో మాట్లాడే పద్ధతిని అలవర్చుకుంటున్నారు. దీని ద్వారా కుటుంబ వ్యవస్థ సమాజంలో బలహీన



✍ కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్, పొలిటికల్ ఎనలిసిస్టు, కవి, రచయిత, గాయకుడు, సామాజిక ఉద్యమకారుడు

పడిపోయి యువత పెడదొ రని ఆలోచనలు ఈ సమాజానికి ఆటంకం కలిగించే విధంగా ఉంటుంది. ఒకవైపు రాజకీయాలు కుల మత ప్రాంత విద్వేషాలను రెచ్చగొడుతూ ఓట్ల రాజకీయాన్ని నడిపిస్తున్న నేపథ్యంలో, ఇంకోవైపు ఇదే యువత సోషల్ మీడియాను వేదికగా చేసుకొని వాడే భాషను ఏ పుస్తకాల్లో చదవలేని విధంగా ఉంటుంది..

**సోషల్ మీడియా పదునైన ఆయుధం. మంచికి వినియోగిస్తే మంచి విస్తృతంగా సమాజంలోకి వెళుతుంది.. కానీ చెడుగా ప్రవర్తిస్తే చెడుతనం యువత మీద సమాజంలో పడి ఎన్నో ఆపదలను ఆటంకాలను తెచ్చే విధంగా మారిపోతుంది. సమాజంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ ఇదో కొత్త సమస్యగా రోజురోజుకు శృతిమించిపోతున్న తరుణంలో ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా గుర్తెరిగి సోషల్ మీడియాలో అసభ్య పదజాలాన్ని వాడుకున్న మనం నేర్చుకున్న చదువు ఏం నేర్పుతుందో ఆలోచించి ఇలాంటి అసభ్య పదజాలాన్ని వాడకుండా జాగ్రత్త పడాలి.**

ఇది ఎవరికి వారు తీసుకోవలసిన నిర్ణయం. అలా కాకపోతే ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి ఇలాంటి వారిని చట్టబద్ధంగా కఠిన శిక్షలకు పాత్రులు అయ్యేలా చూసి వీరిపై చర్యలు తీసుకుంటే కొంతవరకు ఇలాంటి అసభ్య పదజాలాన్ని అరికట్టవచ్చు... ఇక ప్రతి కుటుంబంలోని తల్లి తండ్రి పిల్లలకి ఏం కావాలో తెలుసుకొని వారిని ఓ కంట కనిపెడుతూ వారిని నియంత్రణ చేయకపోతే భారీ ప్రమాదమే జరిగే అవకాశం ఉంటుంది.

అందుకే ప్రతి మనిషి మాట్లాడే స్వాతంత్రం ఉన్నప్పటికీ అవతలి వ్యక్తికి మనసు నొప్పించకుండా ఉండే విధంగా చూసుకోవాలని రాజ్యాంగం మనకు బోధిస్తుంది. ఇక సోషల్ మీడియాలో వస్తున్న వీడియోలపై మీకు నచ్చకపోతే అటువైపు వెళ్లకుండా వాటిపైన ఎలాంటి కామెంట్ చేయకుండా ఉంటే మంచిది. ఇలాంటి అసభ్య పదజాలానికి వెళితే కేసు నమోదు చేసి అసభ్య పదజాలం వాడిన వాళ్లకు తగిన శిక్షలు కూడా ఈ మధ్యకాలంలో మనం చూశాం.. అలాంటి అసభ్య పదజాలం వైపు వెళ్లకుండా సోషల్ మీడియాను మంచి కోసం వాడుకునే ప్రయత్నం చేద్దాం...

## రాములమ్మ దూకుడు షురూ

ఆసక్తికరంగా మారుతున్నాయి.తెలంగాణ కాంగ్రెస్‌లో ఫైర్ బ్రాండ్ విజయశాంతి. దాదాపు 15 ఏళ్ల తర్వాత ఆమె పదవి అందుకున్నారు. అంతకుముందు టీఆర్ఎస్ తరపున మెదక్ నుంచి ఎంపీగా గెలుపొందారు. మారిన రాజకీయాల నేపథ్యంలో గత ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో అడుగుపెట్టారు. స్టార్ క్యాంపెయిన్‌గా చాలా నియోజకవర్గాలను తిరిగారు. ఎమ్మెల్యే కోటాలో ఆమెకు ఎమ్మెల్సీ సీటు ఇచ్చింది కాంగ్రెస్.రాములమ్మ సేవలు ఎమ్మెల్సీగా కాకుండా మరింత విస్తృతం చేయాలని పార్టీ పెద్దలు ఆలోచన చేస్తున్నారట. ఈ క్రమంలో విజయశాంతికి హైకమాండ్ కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు ఓ వార్త హంగామా చేస్తోంది. రేవంత్ కేబినెట్ లో చోటు కల్పించబోతున్నట్టు తెలుస్తోంది. కేబినెట్ లోకి తీసుకున్న తర్వాత ఆమెకి ఏ పదవి ఇస్తారనే దానిపై రకరకాలుగా ప్రచారం సాగుతోంది.రేవంత్ కేబినెట్ లో దాదాపు ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఏడాదిగా వాటిని భర్తీ చేస్తారని ప్రచారం సాగింది. ఇప్పటివరకు పెండింగ్‌లో పడుతూ వస్తోంది. కేబినెట్ విస్తరణలో రాములమ్మతోపాటు మిగతా నేతలకు పదవులు ఇస్తారని అంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విజయశాంతికి మంత్రి పదవిని ఇవ్వడం ద్వారా పార్టీకి అడ్వాంటేజ్ అవుతుందని హైకమాండ్ లెక్కలు వేస్తోంది.ఏకగ్రీవంగా విజయశాంతి ఎన్నికైనట్టు ప్రకటించగానే గురువారం సాయంత్రం మీడియా ముందుకు వచ్చేశారు విజయశాంతి. బీజేపీతోపాటు బీఆర్ఎస్‌పై ఆమె తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీ ఏం చేసింది.. గతంలో కేసీఆర్ ఏమి చేశారు? మొత్తం గుట్టు విప్పి బయటపెట్టారు. ఈ రెండు పార్టీలకు తాను సేవలు అందించానని, సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే పార్టీ నుంచి బయటకు రావాల్సి వచ్చిందన్నారు. తాను ఎమ్మెల్సీ అయినందుకు ఎందుకు బాధపడుతున్నారో తనకు అర్థం కావడం లేదన్నారు.ప్రస్తుతం రాములమ్మ వ్యవహారశైలిని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జాగ్రత్తగా గమనిస్తున్నారు. ఆమె మాట్లాడిన ప్రతీ మాటను గమనిస్తున్నారు. గతంలో జరిగిన విషయాలు ఆమె బయట పెట్టడంతో ప్రస్తుతానికి ఆ పార్టీ నేతలు నోరు మెదపలేదు. ఎందుకంటే గతంలో ఏం జరిగిందో ఇప్పుడున్న నేతల్లో కొంతమంది మాత్రమే తెలుసు.అసెంబ్లీ సమావేశాల తర్వాత పార్టీ నేతలతో సమావేశం కావాలని నిర్ణయించారట కేసీఆర్. దీనిపై ఆ పార్టీ నుంచి ఓ ఫీలర్ బయటకు వచ్చింది. విజయశాంతికి ఏ విధంగా చెక్ పెట్టాలని దానిపై వ్యూహ రచన చేస్తున్నారట. ఆమెని కంట్రోల్ చేయకుంటే పార్టీకి ఇబ్బందులు తప్పవని అంటున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ఏడాది సీఎం రేవంత్‌రెడ్డి దూకుడుగా వెళ్లారు. సెకండ్ ఇయర్ రాములమ్మ వంతు కానుంది. జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్నారు కారు పార్టీ నేతలు. ఈమెని ఎదుర్కోవడం అంత ఈజీ కాదన్న రీసౌండ్ కారు పార్టీలో అప్పుడే మొదలైపోయింది. మొత్తానికి రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో చూడాలి.

# 1000 రూపాయిల గిఫ్ట్.. 51 లక్షల మోసం

✍ జయభేరి, న్యూఢిల్లీ, మార్చి 15:

ఈ రోజుల్లో, చాలా పనులు ఆన్‌లైన్‌లో జరుగుతున్నాయి. కూరగాయలు కొనడం నుంచి క్యాబ్ బుకింగ్ వరకు అన్ని పనులను అరచేతిలోని మొబైల్ నుంచే చేయవచ్చు. ఇప్పుడు, జేబులో ఎక్కువ డబ్బును కూడా తీసుకువెళ్లడం లేదు. నగదు లావాదేవీలు UPI ద్వారా జరుగుతున్నాయి. ఈ ఆన్‌లైన్ గేమ్ ప్రజల పనులను సులభంగా మార్చింది & అందరికీ బాగా నచ్చింది. అదే సమయంలో, అనేక సమస్యలు కూడా సృష్టించింది. ఆన్‌లైన్ లావాదేవీల వల్ల చాలామంది ప్రజలు మోసాల బాధితులుగానూ మారుతున్నారు.ఇటీవలి కాలంలో డిజిటల్ అరెస్ట్ చాలా వేగంగా వ్యాపించింది. షేర్ మార్కెట్‌లో భారీ లాభాలు వస్తాయని చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారు. ఇదే తరహాలో, ఇటీవల మరో పెద్ద మోసం వెలుగులోకి వచ్చింది. కేవలం రూ.1,000 ఓచర్ కోసం ఒక మహిళ రూ.51 లక్షలు పోగొట్టుకుంది. దిల్లీ సమీపంలోని గ్రేటర్ నోయిడా ప్రాంతానికి చెందిన మీను రాణి అనే మహిళను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ద్వారా ఓ అపరిచితుడు సంప్రదించాడు. తన పేరు హరి సింగ్ అని, తాను 15 సంవత్సరాల అనుభవం ఉన్న పెట్టుబడి నిపుణుడిని అని పరిచయం చేసుకున్నాడు. మీను రాణితో మాట్లాడిన తరువాత, ఆమెను ఒక వాట్సాప్ గ్రూపులో చేర్చాడు. ఆ తర్వాత, అదే గ్రూపులోని మరొక మహిళ మీను రాణిని సంప్రదించింది. మహిళా పెట్టుబడిదారులకు రూ. 1000 విలువైన అమెజాన్ ఓచర్‌లు పంపుతున్నట్లు రెండో మహిళ మీను రాణికి చెప్పింది. దీని కోసం ఆమె తన అమెజాన్ ఖాతాలోకి లాగిన్ అవ్వాలని సూచించింది. మీను రాణి అమెజాన్ అకౌంట్‌లోకి లాగిన్ అయిన వెంటనే ఆమెకు వెయ్యి రూపాయలు వచ్చాయి. దీంతో, ఆ వాట్సాప్ గ్రూప్ మీద మీను రాణికి నమ్మకం కుదిరింది. సరిగ్గా ఇక్కడే ఆమె సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడింది. ఆన్‌లైన్ మాయగాళ్లు మీను రాణి నమ్మకాన్ని గెలుచుకున్నారు & స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టాలని ఆమెను ప్రలోభ పెట్టారు. తమకు షేర్ మార్కెట్ అంటే కొట్టిన పిండి అని & ఒక్క నెలలో మూడు నుంచి ఐదు రెట్ల లాభం ఇస్తామని హామీ ఇచ్చారు. దీనికి సాక్ష్యంగా, అదే గ్రూప్‌లో ఉన్న మరి కొందరి గురించి చెప్పారు, వాళ్లు లక్షలు ఆర్జిస్తున్నట్లు నమ్మించారు. మీను రాణి తన బంధువుల నుంచి డబ్బు అప్పుగా తీసుకొని చిన్న మొత్తాలలో పెట్టుబడి పెట్టింది. ఆ కేటుగాళ్లు, మీను రాణి పెట్టుబడిపై లాభాలు వచ్చాయంటూ నకిలీ యాప్‌లలో లాభాలు చూపించారు. కానీ, డబ్బును ఆమె చేతికి ఇవ్వలేదు. ఆశ పెరిగిపోయిన మీను రాణి మరింత డబ్బు పెట్టుబడి పెట్టడానికి బంధువుల నుంచి ఇంకా రుణం అడిగింది. ఓ బంధువుకు అనుమానం వచ్చి ఆరా తీయగా ఈ మోసం మొత్తం బయటపడింది. అప్పటికే రూ. 51 లక్షలు పోయాయి. ఎవరైనా సోషల్ మీడియా ద్వారా మిమ్మల్ని సంప్రదించి డబుల్



లాభాలు, ట్రిపుల్ లాభాలు అని ఊదరగొట్టి & డబ్బులు పెట్టుబడి పెట్టమని అడగవచ్చు. అదంతా మోసమని గ్రహించండి, అలాంటి మాయగాళ్ల ఉచ్చులో పడకండి. ఒకవేళ మీరు పెట్టుబడి పెట్టాలనుకుంటే, ముందుగా ఆ లావాదేవీ చేస్తున్న యాప్‌పై దృష్టి పెట్టండి. మిమ్మల్ని సంప్రదించిన వ్యక్తి నిజాయితీపరుడో, కాదో తెలుసుకోవడానికి అతని పేరును, అతని కంపెనీ గురించి గూగుల్‌లో శోధించండి. ఒకవేళ మీ డబ్బు ఇరుక్కుపోతే సమయం వృథా చేయకుండా "నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేసి మీ ఫిర్యాదును నమోదు చేయండి.

# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రెడిటేషన్

- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ
- హనుమకొండలో రెండు జిల్లాల కార్యవర్గ సమావేశం



**జయభేరి, హనుమకొండ:**

రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులకు ఖచ్చితంగా అక్రెడిటేషన్ కార్డులు దక్కేలా తమ సంఘం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజేఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ భరోసా ఇచ్చారు. శనివారం హనుమకొండ బాల సముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో జరిగిన హనుమకొండ, వరంగల్ జిల్లాల యూనియన్ ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న విరాహత్ అలీ మాట్లాడుతూ, ఈసారి జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ల మంజూరీలో అన్యాయం జరగనుందని కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. అయితే అక్రెడిటేషన్ లను అంగట్లో సరుకుగా మార్చి జర్నలిజం పరువు ప్రతిష్టను దిగజార్చుతున్న శక్తులకు మాత్రం ఈసారి తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. గత ప్రభుత్వ హయాంలో వెలువడిన అక్రెడిటేషన్ జీవో అప్రజాస్వామికంగా ఉందని కొందరు హైకోర్టును ఆశ్రయించి దానిని రద్దు చేస్తూ ఆర్డర్ తెచ్చారని, దీంతో మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో సీనియర్ పాత్రికేయులతో కూడిన కమిటీ నాలుగైదు సార్లు సమావేశమై కొత్త నియమ నిబంధనలను రూపొందించిందని, ఈ నేపథ్యంలోనే అక్రెడిటేషన్ జారీలో జాప్యం జరుగుతున్నట్లు విరాహత్ అలీ స్పష్టం చేశారు. ఏది ఏమైనా వీలైనంత తొందరలోనే జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు అందేలా తమ సంఘం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించాలని, ఇండ్ల స్థలాలు ఇవ్వాలనే డిమాండుతో టీయూడబ్ల్యూజే పోరాడుతున్న దని, ఇటీవలే ఆర్థిక శాఖ, ఆరోగ్య శాఖ మంత్రులను కలిసి విన్నవించడం జరిగిందని, ప్రభుత్వ ఉద్యోగులతో సంబంధం లేకుండా ప్రత్యేకంగా జేహెచ్ఎస్ ప్రారంభించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారని అన్నారు. ఇప్పటికే ప్రెస్ అకాడమీ ద్వారా మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు లక్ష రూపాయలతో పాటు జర్నలిస్టు భార్యకు ఐదేళ్ల పాటు నెలకు రూ. 3వేల పెన్షన్ అందించడం జరుగుతున్నదని, జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ కోసం టీయూడబ్ల్యూజేకృషి చేస్తూనే, బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడే సంఘం టీయూడబ్ల్యూజేమాత్రమేనని, ఏ ప్రభుత్వానికి భజన చేయలేదు కనుకనే డెబ్బై ఏండ్లుగా టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్రంలోఎదురులేని సంఘంగా జర్నలిస్టుల గుండెల్లో నిలిచిందన్నారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ లపై ఇతరులు చేస్తున్న గ్లోబెల్ ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రప్రధాన కార్యదర్శి రాంనారాయణ మాట్లాడుతూ జిల్లాల్లో నిర్మాణ పరంగా టీయూడబ్ల్యూజేను పటిష్ఠం చేయాలని సూచించారు. హైదరాబాద్ తరువాత వరంగల్, హనుమకొండ జిల్లా కేంద్రాలు కీలకమైనవని, నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతూ సంఘం ప్రతిష్టను పెంచాలని సూచించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏదైనా జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ లు అర్హులైన వారందరికీ అందేలా పోరాడాలన్నారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజేరాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి మధు, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎం.రాంచందర్, హనుమకొండ, వరంగల్ జిల్లా కార్యదర్శులు తోట సుధాకర్, మట్టా దుర్గా ప్రసాద్, సీనియర్ నాయకులు దాసరి క్రిష్ణా రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, పి.వేణు మాధవ్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అద్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, రెండు జిల్లాల ఆఫీసు బేరర్లు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**విరాహత్ అలీకి ఘనంగా సత్కారం**

టీయూడబ్ల్యూజే రాష్ట్ర రథసారధిగా బాధ్యతలు స్వీకరించాక తొలిసారి ఓరుగల్లును పర్యటించిన విరాహత్ అలీకి జర్నలిస్టులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. యూనియన్ హనుమకొండ, వరంగల్ జిల్లాల కమిటీలతో పాటు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు సత్కరించారు.




## మెసేజెస్ నీ నమ్మి మోస పోవద్దు

**జయభేరి, మేడిపల్లి :**

నారపల్లి లో నివాసం ఉంటున్న బాధితురాలికి ఇన్స్టాగ్రామ్‌లో బ్రౌజ్ చేస్తున్నప్పుడు, ఇంట్లో ఉన్న పాత నాణేలను పంపడం వల్ల, పెద్ద మొత్తంలో డబ్బు వస్తుందని చెప్పే ప్రకటన కనిపించింది. ఆమె తన దగ్గర ఉన్న కాయిన్స్ ఫోటో పంపిన తర్వాత, ఆమెకు ప్రతిఫలంగా ₹ 46 లక్షలు అందుతాయి అని తెలిపారు. ఆమె వారిని నమ్మి వాట్సాప్ ద్వారా సంప్రదించింది. ఆమె ₹ 46 లక్షలు గెలుచుకున్నట్లు చెప్పగా నమ్మి వారు అడిగిన ఆధార్ కార్డు, ఫోటోను పంపించింది. మరుసటి రోజు నగదు డెలివరీ చేయడానికి ఒక వ్యక్తి ఆమె ఇంటికి వస్తారని చెప్పారు. దీనికి ప్రాసెసింగ్ ఛార్జీల కోసం ₹ 750 చెల్లించాలని వారు కోరగా డబ్బులు పంపించిన ఆమెకి, టాక్స్ క్లియరెన్స్, సెక్యూరిటీ డిపాజిట్, ఎయిర్పోర్ట్ అధికారులు డబ్బులు తీసుకు వస్తున్న వ్యక్తి ని పట్టుకున్నారు. తనని రిలీజ్ చేయుటకు, ఇతర పేర్లతో బాధితురాలినీ నమ్మించి అక్షరాల లక్ష ముప్పై ఆరు వేల రెండు వందల యాభై రూపాయల మోసం చేశారు. దీనిపై మేడిపల్లి పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు కావున ప్రజలు ఇట్టి సైబర్ నేరాల పట్ల తగిన అవగాహనతో ఉండాలని కోరుచున్నారు. ఆన్లైన్ లో వొచ్చే ఇలాంటి ఫేక్ అడ్స్ నీ నమ్మొద్దు.. ప్రజలు సైబర్ క్రైమ్ నేరాల పట్ల తగిన జాగ్రత్తతో ఉండాలని.. ఇన్వెస్ట్మెంట్ చేస్తే డబ్బులు ఎక్కువ ఎర్న్ చేయొచ్చు అని వచ్చే మెసేజెస్ నీ నమ్మి మోస పోవద్దని మేడిపల్లి ఇన్స్పెక్టర్ మేడిపల్లి మండల ప్రజలకు అవగాహన చేయనైనది.

## సైబర్ నేరాల పట్ల జాగ్రత్త



**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ నివాసి కి టెలిగ్రాంకు ఇన్వెస్ట్మెంట్ చేస్తే రోజుకి రూ. 10,000 వరకు సంపాదించవచ్చు అని వచ్చిన మెసేజ్ నమ్మి అతను మొదట రూ. 800 ఇన్వెస్ట్మెంట్ చేయగా రూ. 1040 వచ్చినాయి, తరువాత రూ. 3000 చేస్తే రూ. 3900 వచ్చాయి. దీనితో ఇది నిజమే అని నమ్మిన బాధితుడికి ట్రేడింగ్ ఖాతాను ఏర్పాటు చేసి అందులో టాస్క్ కంప్లీట్ చేయమని కోరగా బాధితుడు 10 టాస్కులు కంప్లీట్ చేయడం జరిగింది. పది టాస్కులు కంప్లీట్ చేసిన బాధితుడికి బోనస్ రూపం లో 1150 రూపాయలు అకౌంట్ కు జమ చేయడం జరిగింది. ముందు ఇన్వెస్ట్మెంట్ చేసిన డబ్బుల గురించి అడగగా మరొక ఐదు టాస్కులను పూర్తి చేసిన తర్వాత మొత్తం డబ్బులు బాధితుని అకౌంట్ కి జమ చేస్తామని చెప్పారు. ఇది నమ్మిన బాధితుడు మిగతా టాస్కులను పూర్తి చేయడానికి కావలసిన లక్ష రూపాయలను వారు చెప్పిన యూపీఐ ఐడీలకు తన యొక్క అకౌంటు నుంచి పంపించడం జరిగింది. ఈ విధంగా బాధితుడు మొత్తం లక్ష 3 వేలు మోసపోయాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు మేడిపల్లి పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సైబర్ నేరాల విషయంలో ఎక్కువగా చదువుకున్న విద్యార్థులు, ఉద్యోగులు, ఇంట్లో ఉంటున్న గృహిణిలు తక్కువ టైంలో ఎక్కువగా డబ్బులు సంపాదించవచ్చని నమ్మి మోసపోవుచున్నారు. కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల తగిన జాగ్రత్త పాటించవలసిందిగా పోలీసు వారు కోరుచున్నారు. షల్ మీడియా మాధ్యమాలలో వచ్చే అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే జాబ్, ఇన్వెస్ట్మెంట్, ఏపీకే ఫైల్స్, ఫెడెక్స్ కాల్స్, లోన్స్ ఇప్పిస్తామని వచ్చే మెసేజ్ లు మరియు లింకుల పట్ల అప్రమత్తత వ్యవహరించాల్సిందిగా మేడిపల్లి పోలీసు వారు కోరుచున్నారు.



## జగదీశ్ రెడ్డి పై సస్పెన్షన్ ఎత్తివేయాలి వడ్త్యా రమేష్

**జయభేరి, దేవరకొండ :**

మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంట కండ్ల జగదీశ్ రెడ్డి పై అసెంబ్లీలో విధించిన సస్పెన్షన్ను వెంటనే తొలగించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వడ్త్యా రమేష్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడం సబబు కాదన్నారు. గత పది సంవత్సరాలు మంత్రిగా చేసి అనుభవం ఉన్న వ్యక్తికి సభలో మాట్లాడరాదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాట్లాడడం విజ్ఞత లేని విషయమే అన్నారు. కక్షపూరితంగా కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పై సస్పెన్షన్ వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జగదీశ్ రెడ్డి అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కడిగిపారేస్తారన్న భయంతో ఏదో సాకు చూపించి అసెంబ్లీ కి రాకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ప్రజానాయకుడని ప్రజల మధ్యనే కాంగ్రెస్తో తేల్చుకుంటాడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఏ హామీ కూడా నెరవేరలేదని విమర్శించాడు. పంటలకు నీరు అందక రైతులు గోడు గోడున విలపిస్తుంటే మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి రైతుల పొలాలకు వెళ్లి వారి ఇంటికి వెళ్లి ఓదారుస్తున్న గొప్ప దయాహృదయుడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం అతి త్వరలో మూల్యం చెల్లించుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వం పై అతి త్వరలో తిరగబడతారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## రాజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నబిఆర్ఎస్ నాయకులు



**జయభేరి, హసన్ పర్తి, మార్చి 15:**

వరంగల్ జిల్లాలో ఏప్రిల్ 27 న నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభ ఏర్పాటుకు దేవన్నపేటలో (సభాస్థలి) చేయాల్సిన ఏర్పాట్లు, సభాస్థలికి అనుసంధానంగా ఉన్న ప్రధాన రహదారులను, పార్కింగ్ స్థలాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, దాస్యం వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపనేని నరేందర్. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షులు బండి రజనీ కుమార్ తో పాటుగా కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం

- GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**జయభేరి, హయత్ నగర్ :**

GHMC సరూర్నగర్, హయత్ నగర్ సర్కిల్ 3 కార్యాలయంలో ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో భాగంగా GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు E.E ఆశాలత, D.E కనకయ్య, A.E స్వప్న, టౌన్ ప్లానింగ్ TPS అక్బర్, పాషా అధికారులతో కలిసి టెండర్ ప్రాసెసింగ్ లో మిగిలి ఉన్న పనులను, కొన్ని సమస్యలతో ఉన్న పనులను రివ్యూ చేసి వెంటనే టెండర్ ప్రాసెసింగ్ చేయాలని, ఇంకా మిగిలి ఉన్న పనులను తొందరగా పూర్తి చేయాలని చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాల నుండి ఆటోనగర్ స్మశానవాటికలో ఫిట్ చేసిన బోర్లను దొంగలు ఎత్తుకెళ్లడం. అదేవిధంగా శశాన వాటికను పట్టించుకోకపోవడంతో మళ్లీ అధికారులతో రివ్యూ చేసి సెక్యూరిటీతో బోర్లను ఫిట్ చేయించాలని సుమారు రూ. 60.00 లక్షలతో స్మశాన వాటికలో మళ్ళీ వివిధ అభివృద్ధి పనులు చేయిస్తున్నామని అన్నారు. మొన్న జరిగిన కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నించిన సమస్యపై జిహెచ్ఎంసి లోనే ప్రాజెక్ట్ పైలెట్ కింద మన డివిజన్ నుండి సి.సి రోడ్డు, డ్రైనేజీ, వాటర్ లైన్, స్ట్రీట్ లైట్స్ తో కూడిన మోడల్ రోడ్డుగా పుల్లారెడ్డి సీట్ హౌస్ వెనుక నుండి ఆదర్శనగర్ కాలనీ డబల్ బెడ్ రూం రోడ్డు వరకు సుమారు రూ. 2.00 కోట్ల వ్యయంతో మోడల్ రోడ్డు నిర్మించేందుకు టెండర్ ప్రాసెసింగ్ చేయించడం జరిగిందన్నారు.

హయత్ నగర్ వీరభద్ర నగర్ లో ఉన్న SC స్మశాన వాటిక ప్రహరీ గోడ, గోడ పైన ఫెన్సింగ్ నిర్మాణమునకు సుమారు రూ. 60.00 లక్షలు. మన్సూరాబాద్, హయత్ నగర్ శివారు ప్రాంతాల్లోని సుమారు రూ. 2.00 కోట్ల నిధులతో వివిధ కాలనీలో సి.సి రోడ్లు రివ్యూ మీటింగ్ లో టెండర్లు వేయించడం చేయించడం జరిగింది. వివిధ కాలనీలో ఆదిత్య నగర్ కాలనీ, సూర్యోదయ నగర్ కాలనీ, పవనగిరి కాలనీ ఫేస్ 1, సహారా ఎస్టేట్స్, పవనగిరి కాలనీ ఫేస్ 2, శివగంగా కాలనీ. మేయర్, కమిషనర్ తో స్పెషల్ బడ్జెట్ లో భాగంగా సుమారు రూ. 4.00 కోట్లతో వివిధ ప్రాంతాల్లో సెంట్రల్ బ్యాంక్ కాలనీ శివాలయం చౌరస్తా రోడ్డు (వాటర్ స్టాగేషణ్). సహారా రెండో గేటు నుండి పెట్రోల్ బంక్ వరకు సి.సి రోడ్డు.. జడ్జెస్ కాలనీలో వాటర్ స్టాగేషణ్ పాయింట్ వద్ద సి.సి రోడ్డు. ఈ విధంగా అధికారులతో మరియు ఉన్నతాధికారులతో డివిజన్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు పోరాడుతున్నాం. కనుక ముందే సమాచారం ఇస్తూ ఎల్లవేళలా మేము ముందుండి పనిచేస్తున్నామని తెలియజేయడానికి రివ్యూ మీటింగ్ లో ఏర్పాటు చేసుకొని ఇంకా డివిజన్లోని సమస్యలను 100% గా పూర్తి చేసుకున్నందుకు కృషి చేస్తామని అన్నారు. చెప్పిన ప్రతి సమస్యకు సానుకూలంగా స్పందిస్తూ వెంటనే బడ్జెట్ను సాంక్షన్ చేస్తున్న జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తికి, ఎల్.నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి మా డివిజన్ అభివృద్ధి కొరకు అనునిత్యం సహకరిస్తున్నందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని అన్నారు.

## సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి అవగాహన

- అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దు
- సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది
- మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం
- మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత
- గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి




**జయభేరి, వర్గల్, మర్చి 15 :**

గౌరారం మహాత్మా జ్యోతిబాపూలే బీసీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను, మహిళలను ఎవరైనా వేధిస్తే వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట షీ టీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 కాల్ చేసి తెలుపాలని సూచించారు. పిల్లలను చదివించటానికి తల్లి దండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సామాజిక రుగ్మతల గురించి గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు, ఏఎస్ఐ, మహిళ కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్ అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## దుర్గామాంబ ఆలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బండారు



**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలం ధర్మారాయుడుపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గమాంబ అమ్మవారి ఆలయ ప్రారంబొత్సవంలో మాడుగుల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అమ్మవారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక టీడీపీ నాయుకులు, రావాడ సర్పంచ్ మొటూరు సన్యాసినాయుడు, వై కా పా మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు,గ్రామ మాజీ ఎంపీటీసీ కావాలి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వాడచీపురుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర



**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలం వాడచీపురుపల్లి గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇది ప్రతి నెల మూడవ శనివారం రాష్ట్ర ప్రభుత్వం నిరహిస్తుంది. ఈ కార్యక్రమం ఉద్దేశించి డాక్టర్ కనక రావు మాట్లాడుతూ ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది ప్రతివారు తమ ఇంటిలోనూ చుట్టుపక్కల మరియు బహిరంగ ప్రదేశంలో చెత్తాచెదారములు లేకుండా చూసుకోవాలని మొక్కలను నాటాలని అలాగే ప్లాస్టిక్ ను వాడకుండా ఉండాలని దీనివలన క్యాన్సరు మరియు కిడ్నీ రోగాలు రాకుండా ఉంటాయని అలాగే పరిసరాలు శుభ్రంగా ఉండటం వలన రోగముల నుంచి భారి పడకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. అలాగే దీనిపై అక్కడకి వచ్చిన వారు అందరి చే ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో వాడచీపురుపల్లి ప్రాధిమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ ఆదేశాలను తుంగలోకి తొక్కిన అధికారులుపై చర్యలు తీసుకోవాలి

**జయభేరి, పరవాడ:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆంధ్ర దివాన్ స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రతి నెల మూడవ శనివారం ఒక గ్రామంలో నిర్వహించాల్సి ఉంది. కానీ దీని విరుద్ధంగా తాడి ప్రజలందరును రాంకీ హబ్ నిర్వహిస్తున్న కార్యక్రమానికి మండల అధికారులు తాడి ప్రజలను రమ్మని చెప్పడం దుర్మార్గమైన చర్య అని సిఐటియు ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కాలుష్యకారకమైన గ్రామంలో నిర్వహించవలసిన ఆంధ్ర దివాన్ స్వచ్ఛత కార్యక్రమం ఒక కార్పొరేట్ కంపెనీలో ఫార్మా డెవలపర్ దగ్గర నిర్వహించడం మంచిది కాదని కాలుష్యమైన గ్రామంలో నిర్వహించాలని గ్రామంలో ప్రజలు తీవ్రమైన జబ్బులతో అల్లాడుతున్నారని గ్రామాన్ని తరలిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీతో గ్రాముల అభివృద్ధి లేకపోవడంతో ఫార్మా కాలుష్యం ఒకవైపు దోమలు తో మరోవైపు ప్రజల అల్లాడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాన్ని వెంటనే తరలించడానికి చర్యలు చేపట్టాలని గని శెట్టి డిమాండ్ చేశారు. అధికారులు కార్పొరేట్ సంస్థలకు ఆంధ్ర దివాన్ నిర్వహించడం కాకుండా గ్రామాల్లో నిర్వహించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల శాఖ అధికారులు పరిశ్రమల్లో నిర్వహిస్తారని, తాసిల్దార్ ఎంపీడీవోలు గ్రామాల్లో నిర్వహించాలని ప్రజల అభివృద్ధి కోసం ప్రజల ఆరోగ్యాల కోసం కృషి చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కండేపల్లి లక్ష్మి, పార్వతి, రమణమ్మ, తాడి ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాలమ్మ తల్లి అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవం



**జయభేరి, పరవాడ:**

పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం రావాడ పంచాయతీ ధర్మారాయుడుపేట గ్రామంలో శనివారం శ్రీ శ్రీ శ్రీ దుర్గాలమ్మ తల్లి అమ్మవారి ఆలయం ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు గండి రవికుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకొని ఆ అమ్మవారి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలు అందరిపై ఉండి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఆయనతో స్థానిక వైస్సార్సీపీ నాయకులు కోన రామారావు, కావలి రాజు, బొట్ట గోవింద్, బొట్ట వాసు, నాయుకులు బుగుడి రామ గోవింద్, మంత్రి గిరి ప్రసాద్, యడ్ల నాయుడు, సిరపరపు వాసు, కరక రాము, గురి శ్రీనివాస్, గ్రామ పెద్దలు, మహిళలు, గండి రవికుమార్ యువ సైన్యం పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- మండల అభివృద్ధిలో భాగంగా కోటి రూపాయలు మంజూరు
- కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు మునుకు శ్రీనివాస్ రెడ్డి



**జయభేరి, కోదాడ :**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ దిశగానే అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని అనంతగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అనంతగిరి మండల అభివృద్ధిలో భాగంగా 19 గ్రామాలకు ఎన్ఆర్ఈజీఎస్ నుండి కోటి రూపాయలను మంజూరు చేశారని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు శనివారం 19 గ్రామాల కు సంబంధించి ప్రెసిడెంట్ కాపీలను సంబంధిత నాయకులకి ఆయన అందజేశారు. ఎక్కడ అభివృద్ధికి ఎమ్మెల్యే రాజీ పడడం లేదని, అడిగిన వెంటనే నిధులను మంజూరు చేస్తుందని, ఈ సందర్భంగా అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, మండలం ముఖ్య నాయకులు బుర్ర పుల్లారెడ్డి,డేగ కొండయ్య,ప్రధాన కార్యదర్శి జొన్నలగడ కోటేశ్వరరావు,అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, కిష్టాపురం గ్రామ శాఖ అధ్యక్షులు జ్ఞానేందర్ రెడ్డి,వాయిలసింగారం గ్రామ శాఖ అధ్యక్షులు కంటి వేణు, హనుమంతు వెంకటేశ్వర్లు, రామారావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కమీషనర్ సమీక్షా సమావేశం




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మున్సిపాలిటీ నందు మునిసిపల్ కమీషనర్ వై. సుదర్శన్ అధ్యక్షతన మునిసిపల్ నందలి అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయనైనది. ఆస్తి పన్నులు, నీటి కులాయిల బిల్లులు, వాణిజ్య లైసెన్స్ ఫీజులు వసూలు చేయాలని ఆదేశించారు. ప్రజలు కూడా సహకరించి బిల్లులు చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని పట్టణ ప్రజలను కోరారు. అదేవిధంగా పట్టణంలోని దుకాణాల ముందు చెత్త వేయకుండా చూసుకోవాలని వ్యాపార యజమానులకు కోరడం జరిగింది, వేసవి కాలం దృష్ట్యా మంచినీటిని వృధా చేయరాదని పొదుపుగా వాడుకోవాలని కోరారు. ఆన్ ఆఫ్ లేని నల్లాలకు ఆన్ ఆఫ్ లు ప్రజలే బిగించుకోవాలని ఆదేశించారు. ఆలా చేయకుండా నిర్లక్ష్యంవహించి నీటిని వృధా చేసినట్లు అయితే అట్టి నల్లాలను ఎటువంటి సమాచారం ఇవ్వకుండా డిస్కనెక్ట్ చేస్తామని హెచ్చరించారు. ఇట్టి సమావేశం లో రెవిన్యూ ఆఫీసర్ ఆరిఫ్, సానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్, అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రాకేశ్, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువతను ఉద్యోగం ఉపాధి అవకాశాలకోసం అధికారులు ప్రోత్సహించాలి

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**జయభేరి, పరకాల, మార్చి 15:**



శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల నియోజకవర్గం పరిధిలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, ట్రైనింగ్ సెంటర్, పాల డెయిరీల ఏర్పాటు, పరకాల నియోజకవర్గ నిరుద్యోగ యువతీయువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే జాబ్ మేళా నిర్వహణ పై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద,వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మహిళలకు ఇస్తున్న కుట్టు శిక్షణ కార్యక్రమం, ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను ఎమ్మెల్యేకు వివరించారు. టెక్స్టైల్ పార్క్, పాల డెయిరీ కి సంబంధించిన వివరాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్య దేవి ఎమ్మెల్యేకు తెలియజేశారు. టెక్స్టైల్ పార్క్, పాల డెయిరీల ఏర్పాటు, జాబ్ మేళా తదితర అంశాలపై కలెక్టర్లు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే చర్చించారు.

ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు, యువత సంక్షేమం కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాలలో ఎన్నారైల భాగస్వామ్యమయ్యేలా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. మహిళలు, యువత ఉపాధి సాధించేలా అధికారులు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సబ్సిడీ పథకాలు అందేలా సమన్వయంతో చర్యలు చెపడదామన్నారు. రైతులతో ఏర్పాటు చేసిన సొసైటీ లు పాడి రంగంలో రాణించే విధంగా పాల డెయిరీల ఏర్పాటు చేయడానికి ముందస్తుగా స్ఫూర్తిగా నిలుస్తున్న ముల్కనూర్ సొసైటీ లో శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాల రూపకల్పనకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఒక్కో బ్యాచ్ కు రెండు రోజుల పాటు ఇచ్చే శిక్షణలో సొసైటీ నిర్వహణ కు సంబంధించిన వివిధ అంశాల పై రైతు సొసైటీ సభ్యులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. డెయిరీల ఏర్పాటు కు అనువైన స్థలాలను వెంటనే గుర్తించాలని, అందుకు సంబంధించిన ప్రక్రియ ను పూర్తి చేయాలన్నారు. పాడీలో కొత్త రైతులను ప్రోత్సహించేవిధంగా గుర్తించాలన్నారు. ఆ బాధ్యత ను ఏపీ ఎంలకు అప్పగించాలన్నారు. రైతులకు వివిధ రకాల ప్రోత్సాహకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయని, వాటిని రైతులకు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే నెల నాలుగవ తేదీన దామెర మండలానికి రాష్ట్ర ఇటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరవుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో చిన్న తరహా పరిశ్రమల స్థాపన ఉన్న అవకాశాలను అధికారులు పరిశీలించాలని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకూ దాదాపుగా 3వేల 500మంది ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం నమోదై ఉన్నారని, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏప్రిల్ 4వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, ఇందుకు 50 వరకు వివిధ సంస్థలు, కంపెనీలు వస్తున్నాయన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకునేలా అధికారులు తోడ్పాటు అందించాలన్నారు.

# విశ్రాంతి తీసుకోవాల్సిన ఉపాధ్యాయుడు.. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తుండు..

- 20 దశాబ్దాలుగా పాఠాలు చెబుతున్న రిటైర్డ్ టీచర్
- గజ్వేల్ నుంచి 15 కిలోమీటర్లు తన సొంత ఖర్చులతో వెళ్తున్న వైనం
- జగదేపూర్ మండలం తిగుల్ గ్రామం ఉపాధ్యాయుడు బాల్ రెడ్డి

**జయభేరి, గజ్వేల్, మర్చి 15 :**






విశ్రాంతి తీసుకోవాల్సిన సమయంలో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు ఈ బడిపంతులు.... దశాబ్దాల క్రితం బడి పంతులు అంటే బతుకు లేక బడి పంతులు అనేవారు రాను రాను బతుకుదెరువు కోసం బడి పంతులు అనే స్థాయికి వచ్చింది... నాటి కాలంలో బడి పంతుళ్లు చాలీ చాలని వేతనాలతో జీవితాలను గడిపేవారు. నేడు బడి పంతులు అంటేనే లక్షల్లో జీతాలు అనే స్థాయికి చేరుకుంది. నేటి కాలంలో టీచర్లు సమయానికి బడికి వెళ్లుతున్నామా... పిల్లలకు విద్య బోధన చేస్తున్నామా...నెల గడిచే సరికి జీతాలు తీసుకుంటున్నమా...మా పిల్లలను కార్పొరేట్ పాఠశాలల్లో చదివిస్తున్నమా అనుకునే వారు చాలా మంది ఉపాధ్యాయులే ఉంటారు. కానీ గత ఐదు దశాబ్దాల క్రితం చాలీచాలని జీతాలతో ఉపాధ్యాయ వృత్తిలో చేరి రెండు దశాబ్దాల క్రితం ఉద్యోగ విరమణ పొందాడు. విశ్రాంతి తీసుకుని మనమండ్లు, మనుమరాళ్ల తో హాయిగా గడపవలసిన శేష జీవితాన్ని బడి పిల్లలతో గడుపుతూ నేటికీ సొంత గ్రామంలో విద్యార్థులకు ఎలాంటి లాభాపేక్ష లేకుండా సొంత గ్రామానికి పదిహేను కిలోమీటర్ల దూరం నుండి సొంత ఖర్చులు భరించుకుంటూ వస్తూ గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు బోధన చేసి వారు ఉన్నత స్థాయిలో ఉంటే వారిని చూసి ఆనంద పడాలనే మంచి ఉద్దేశ్యంతో ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు ఉచితంగా బోధిస్తూ ఎంతో మంది మన్ననలు పొందుతున్నాడు... విశ్రాంత ఉపాధ్యాయుడు. సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన బాల్ రెడ్డి పంతులు పై ప్రత్యేక కథనం. ప్రస్తుతం ఆ మాస్టర్ వయసు ఎనిమిది దశాబ్దాలు. ఈ ఉపాధ్యాయుడు 1970 ఏటా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా తన వృత్తిని ప్రారంభించాడు.మొదటి సారి ప్రభుత్వ ఉద్యోగం రాగానే ములుగు మండలం అచ్చాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో చేరాడు. అప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో మూడు దశాబ్దాలకు పైగా సుదీర్ఘంగా పేద విద్యార్థులకు విద్యా బోధన చేసి 2004వ సంవత్సరంలో జగదేవపూర్ మండలంలోని అనంతసాగర్ పాఠశాలలో పని చేస్తూ ఉద్యోగ పదవీ విరమణ పొందాడు.



నాటి నుండి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకోకుండా విద్యార్థులకు ఎంతో కొంత సహాయం అందించాలనే ఉద్దేశంతో విద్యా బోధన చేస్తునే ఉన్నాడు. బాల్ రెడ్డి పంతులు గజ్వేల్ లో స్థిరపడిన తన సొంత గ్రామం జగదేవపూర్ మండలంలోని తిగుల్ లో నయా పైసా లాభం ఆశించకుండా విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నాడు. తన స్వ గ్రామం తిగుల్ కు రావడానికి రోజు 15 కిలో మీటర్లు ఆటోలో వచ్చి విద్యార్థులకు పాఠాలు నేర్పిస్తారు. గడచిన దశాబ్ద కాలంగా స్వగ్రామం తిగుల్ లో తెలుగు, మ్యాథ్స్, ఇంగ్లీష్ బోధిస్తున్నాడు. వయసుతో సంబంధం లేకుండా ఉదయం నుంచి సాయంత్రం వరకు పిల్లలతోనే గడుపుతున్నారు. నేటి కాలంలో ఉద్యోగ విరమణ పొందిన తరువాత మనకేంటిలే మన పని మనం చేసుకుంటే పోతుందిగా అనుకునే వారే ఉంటారు. కానీ బాల్ రెడ్డి పంతులు మాత్రం గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువగా పేద కుటుంబాల వారే విద్యను అభ్యసిస్తారని వారి కుటుంబాలకు రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి ఉంటుందని, వారికి ఇంటి వద్ద ట్యూషన్ చెప్పించలేని పరిస్థితి ఉంటుందని వారి పిల్లలు ఉన్నత చదువులు చదువలనేదే నా ప్రయత్నం అని రిటైర్డ్ మాస్టర్ బాల్ రెడ్డి వివరించారు. ప్రస్తుత సమాజంలో ఇంకా ఇలాంటి వారు కూడా ఉన్నారా అంటూ ఈ మాస్టర్ పై సమాజంలో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# సెంట్ పీటర్స్ టాలెంట్ స్కూల్లో ఘనంగా కాన్ఫరెన్స్ (ఎస్ఎల్సి) ప్రోగ్రాం

**జయభేరి, గజ్వేల్, మర్చి 15 :**




గజ్వేల్ తూప్రాన్ రోడ్డు గల సెంట్ పీటర్స్ టాలెంట్ స్కూల్లో ఘనంగా విద్యార్థి నేతృత్వంలోని కాన్ఫరెన్స్ (ఎస్ఎల్సి) కార్యక్రమానికి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జానెట్ హాజరై ఈ కార్యక్రమానికి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఫాదర్ ఫిలిక్స్, కరస్పాండెంట్ సేవియర్ వారు మాట్లాడుతూ విద్యార్థులు తన విద్యార్థుల జ్ఞానం, నైపుణ్యాలను ప్రదర్శించే వార్షిక విద్యార్థుల నేతృత్వంలోని సమావేశం (ఎస్ఎల్సి) ను నిర్వహించి కార్యక్రమంలో సైన్స్ ఎగ్జిబిషన్, కళలు, చేతిపనుల ప్రదర్శన కూడా చేశారు.విద్యార్థులు 1 నుండి 5 వ తరగతి వరకు విద్యార్థులు తమ జ్ఞానం, నైపుణ్యాలను స్వతంత్రంగా ప్రదర్శించడానికి ఒక చక్కటి వేదిక అని అన్నారు. ప్రతి తరగతి వారి సబ్జెక్టులకు సంబంధించిన అంశాన్ని ఎంచుకుని, వారి ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతో ఒక వేదికను అందించడం వారి పిల్లల విద్యా పురోగతిని అర్థం చేసుకోవడంలో తల్లిదండ్రులు నిమగ్నం అయ్యారు. ఇందులో భాగంగా హౌస్ సైన్స్ ఎగ్జిబిషన్ కూడా నిర్వహించడం జరిగింది. పాఠశాలలోని నాలుగు గృహాలు వివిధ శాస్త్రీయ ప్రదర్శనలలో పోటీపడ్డాయి. ఎస్ ఎల్ సి కార్యక్రమంలో తల్లిదండ్రులకు ఇటువంటి సమావేశం నిర్వహించడం వల్ల విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం వారి ప్రతిభను ప్రదర్శించడానికి ఎంతో ఉపయోగపడుతుంది. విద్యార్థులు చురుకుగా ఎక్సిబిషన్ లో పాల్గొనడం చూసి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రాంగణం విద్యార్థులు తల్లిదండ్రులతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫాదర్ ఫిలిక్స్, కరస్పాండెంట్ సేవియర్, ఉపాధ్యాయులు యాజమాన్యం, సిబ్బంది విద్యార్థుని, విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సభ్యత్వ రద్దు మరిచిన కేటీఆర్

**జయభేరి, గజ్వేల్, మర్చి 15 :**

టిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం కాకుండా ఆయన శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆమరణ దీక్ష చేస్తాననడం దయ్యాలు వేదాలు వల్లించడమే అవుతుందని ఎద్దేవా చేశారు. అయితే గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శాసన సభ్యత్వాలను రద్దు చేసిన విషయాన్ని కేసిఆర్, కేటీఆర్, హరీష్‌రావులు గుర్తుకు తెచ్చుకోవాలని విమర్శించారు. రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ ను అగౌరవపరచడం సిగ్గుచేటు కాగా, ఆయనకు క్షమాపణ చెప్పాల్సింది పోయి ఆందోళనల పేరిట రోడ్డున పడడం తగదని నిలదీశారు. ముఖ్యంగా దళితులంటే కెసిఆర్ కుటుంబానికి గిట్టదని, నాడు దళితుడిని సీఎం చేస్తానని చెప్పిన కేసీఆర్ తానే సీఎం పదవిలో కూర్చున్న విషయాన్ని గుర్తు చేశారు. అంతేకాకుండా అప్పటి మంత్రి రాజయ్యను ఎలాంటి కారణం లేకుండా మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి దళిత సమాజాన్ని కించపరిచినట్లు తెలిపారు. అసెంబ్లీలో జరిగిన సంఘటనలకు బాధ్యత వహించి కెసిఆర్ తన ఎమ్మెల్యేలను మందలించాల్సింది పోయి మౌనంగా ఉండడంలో అంతర్యమేమిటని నిలదీశారు. ఉద్యమ కాలం నుండి ఆ పార్టీలో దళితులకు అవమానమే జరగగా, ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీకి దళితుల పట్ల ఉన్న ప్రేమను ప్రజలు, దళిత సమాజం అర్థం చేసుకోవాలని వివరించారు.

## అండర్ డ్రైనేజీ పనుల ముసుగులో అక్రమ ఇసుక దందా

- ఆగ్రహం వ్యక్తం చేసిన పెద్దల సభ నేత



**జయభేరి, నాగర్ కర్నూల్ :**

జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న అండర్ డ్రైనేజీ పనుల ముసుగులో మున్సిపల్ కార్యాలయ లంలో పనిచేస్తున్న అధికారి ఆశీస్సులతో మాజీ కౌన్సిలర్ మరియు అతని అనుచరుడు అక్రమంగా ఇసుకను డంపు చేసి లక్షల రూపాయలను ఆర్జించినట్లు పట్టణంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారి గుండా వేసే అండర్ డ్రైనేజీ పనులకు 25 లక్షల రూపాయలను మంజూరు చేయగా పనులను ప్రారంభించిన సదరు నేతలు అధికారి అండదండలతో వందల క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం ఉంటుందని వివిధ చలాన్ల ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఇసుకను డంపు చేసి ఇతరులకు టిప్పర్ల ద్వారా ,ట్రాక్టర్ల ద్వారా విక్రయించినట్లు సమాచారం. సుమారు వందల క్యూబిక్ మీటర్ల ఇసుకతో మూడు కోట్ల పైగా కాంట్రాక్టులు చేయవచ్చని అలాంటి అంచనాలు అధికారులతో ఉన్నప్పటికీ అధికార పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ మున్సిపల్ అధికారులతో కుమ్మక్కు కావడం వల్లే అదనంగా ఇసుకను తరలించేందుకు అనుమతులు తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.. మున్సిపాలిటీలో జరిగే పలు అక్రమాలకు సదరు మాజీ కౌన్సిలర్ కారణమని విమర్శలు పెద్దల సభలో ప్రాతినిత్యం వహిస్తున్న జిల్లాకు చెందిన నేతకు పలువురు కార్యకర్తలు వివరించడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. వీళ్ళ ద్వారా ఓటు పరంగా లాభం లేకున్నా టౌన్ లో ఓట్లు పోయే విధంగా ఉంది కార్యకర్తలు ప్రజలు వాపోతున్నారు. వివిధ మరమ్మత్తుల పనులలో కూడా వీరి ప్రమేయంతో భారీగా అంచనాలు పెంచేసి ప్రభుత్వ ధనాన్ని స్వాహా చేసినట్లు తెలిసింది.

ప్రభాత
జయభేరి
సినిమా
16-03-2025
ఆదివారం
jayabheridaily.com

# మైల్‌స్టోన్ మూవీకి రంగం సిద్ధమవుతుందా?

వంద సినిమాల్లో హీరోగా నటించడం సామాన్యమైన విషయం కాదు. గతంలో హీరోలు ఏడాదికి పదిపది హేను సినిమాలు చేసే రోజుల్లో అది చెల్లుబాటైంది. ఇప్పుడున్న హీరోలకైతే అది తీరని కలే. ప్రస్తుతం లైమ్‌లైట్లో ఉన్న హీరోల్లో వంద సినిమాలు పూర్తి చేసిన హీరోలు చిరంజీవి, బాలకృష్ణ మాత్రమే. వారు కూడా తమ హయాంలో ఏడాదికి ఏడెనిమిది సినిమాలు చేశారు కాబట్టే అది సాధ్యమైంది. అయితే.. ఈ వరుసలో వందకు చేరువ కాగల హీరోలు ఇప్పటికీ ఇద్దరుముగ్గురున్నారు. వారిలో నాగార్జున ముందున్నారు. ఆయన ఇప్పటికే హీరోగా వందకు చేరువయ్యారు. ప్రస్తుతం కూలీ, కుబేర సినిమాలతో నాగ్ బిజీగా ఉన్నారు. వాటి తర్వాత మైల్‌స్టోన్ మూవీపై దృష్టి పెట్టనున్నారాయన. తమిళంలో 'నితమ్ వరు వానమ్' అనే ప్రేమకథను తెరకెక్కించిన రా.కార్తీక్ అనే కుర్ర దర్శకుడు ఇటీవలే నాగార్జునకు ఓ కథ వినిపించాడట. పూర్తిస్థాయి కమర్షియల్ అంశాలతో ఉన్న ఆ కథ తన వందవ సినిమాకు కరెక్ట్ అని నాగ్ భావించినట్టు ఫిల్మ్ వర్గాల సమాచారం. ప్రస్తుతం బౌండ్ స్క్రిప్ట్‌ని సిద్ధం చేసే పనిలో రా.కార్తీక్ ఉన్నాడట. అక్కినేని నాగార్జున వందవ సినిమా అంటే.. అభిమానులకు అది నిజంగా ప్రతిష్టాత్మకమైనది. పక్కాగా హిట్ అవ్వాల్సిందే. మరి రా.కార్తీక్ ఎలాంటి కథ రాశాడో, ఈ బరువైన బాధ్యతను ఎలా మోస్తాడో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.





# వయ్యారాలతో మతి పోగొడుతున్న..

అప్సరరాణి.. ఈ బ్యూటీ చాలా మంది కుర్రకారు కలల రాకుమారి. తన అందాలతో ఎంతోమంది హృదయాలను బద్దలు కొట్టింది ఆమె. అంతే కాదు అందాలు ఆరబోయడం లోనూ వెనుకాడదు ఆ హాటీ. ఇండస్ట్రీలో అడుగు పెట్టడమే హాట్ బ్యూటీగా ఎంట్రీ ఇచ్చింది. ఆర్జీవీ ఫేవరెట్ హీరోయిన్ గా మారిపోయింది. ఆయనతో వరుస సినిమాలు చేసింది అప్సరరాణి. ఈ ముద్దుగుమ్మ అసలు పేరు అంకేత మహారాణా.. కానీ ఆమె సినిమా ఇండస్ట్రీలో అప్సరా రాణిగా మంచి క్రేజ్ తెచ్చుకుంది. ముఖ్యంగా ఆర్జీవీ తెరకెక్కించిన సినిమాలతో ఈ అమ్మడు విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. 4 లెటర్స్ అనే సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. తెలుగు, హిందీ భాషల్లో సినిమాలు చేసి ఆకట్టుకుంది. బికినీ సీన్స్ కు ఈ బ్యూటీ కేరాఫ్ అడ్రస్ అనే చెప్పాలి. సినిమాల్లో బోల్డ్ సీన్స్ లో , రొమాంటిక్ సీన్స్ లో రెచ్చిపోయి నటిస్తుంది ఈ చిన్నది. ఇక ఆ మధ్య ఆర్జీవీ తెరకెక్కించినా డేంజర్ అనే సినిమాలో ఓ రేంజ్ లో అందాలతో రెచ్చిపోయింది అప్సర రాణి. అలాగే సోషల్ మీడియాలోనూ ఈ చిన్నది సెగలు రేపే ఫోటోలు షేర్ చేస్తూ కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది. తాజాగా వైట్ శారీలో కొన్ని ఫోటోలు షేర్ చేసింది ఈ వయ్యారి భామ. ఈ ఫోటోలు కుర్రాళ్లకు నిద్ర పట్టకుండా చేస్తున్నాయి.



# ఇప్పుడు ఎలా ఉందో చూస్తే మ్యాడైపోతారు..

మంచు మనోజ్ సినిమాలు హిట్ ఆర్ ఫ్లాప్ అనే విషయాలు పక్కనబెడితే మనోడి స్క్రిప్ట్ సెలక్షన్ చాలా భిన్నంగా ఉంటుంది. అందుకే మనోజ్‌కు సెపరేట్ ప్యాన్ బేస్ ఉంది. ఇక మనో సినిమాల్లో బిందాస్‌కు చాలామంది కనెక్ట్ అయ్యారు. 2010 వచ్చిన ఈ సినిమా ఓ సెటాఫ్ ఆడియెన్స్‌ను అలరించింది. కేవలం 3 కోట్లతో తెరకెక్కిన ఈ చిత్రం.. అప్పట్లో 8 కోట్ల వరకు రాబట్టినట్లు చెబుతుంటారు. ఈ సినిమాలో మనోజ్ మంచి ఎనర్జీతో కనిపిస్తాడు. అతని కామెడీ, యాక్షన్ బాగుంటుంది. అయితే ఈ చిత్రంలో హీరోయిన్‌గా చేసిన ముద్దుగుమ్మ గుర్తుందా..? తన పేరు షీనా షహబాది. ఈ ముద్దుగుమ్మ బిందాస్ సినిమా తర్వాత కొన్ని సినిమాల్లో నటించింది. తెలుగులో నందీశ్వరుడు, యాక్షన్ 3డి, నువ్వే నా బంగారం, గడ్డం గ్యాంగ్ అనే చిత్రాల్లో మాత్రమే కనిపించింది. అలాగే పలు సినిమాలు చేసినా పెద్దగా గుర్తింపు రాలేదు. తర్వాత టీవీ సీరియల్స్‌లో యాక్ట్ చేసింది. అయితే ఈ ముద్దుగుమ్మ 2019 తర్వాత అటు సినిమాలలోనూ, ఇటు బుల్లితెర మీద కనిపించలేదు. కాగా షీనా షహబాది ఇండస్ట్రీకి రాకముందే వైభవ్ గోర్ అనే వ్యక్తిని పెళ్లాడి విడాకులు ఇచ్చేసింది. ఇటీవల భూషన్ అనే కోరియోగ్రాఫర్‌ను పెళ్లి చేసుకుని.. ఫ్యామిలీ లైఫ్ లీడ్ చేస్తోంది. తన ఫోటోలు ఇప్పుడు చూస్తే మీరు స్టన్ అవుతారు. ఎందుకంటే తన గ్లామర్ ఇసుమంత కూడా తగ్గలేదు. ట్రెండీ లుక్స్‌తో ఈ చిన్నది ఇప్పుడూ సూపర్ హాట్‌గా కనిపిస్తోంది. తన ఫోటోలపై మీరూ ఓ లుక్కేయండి...



# కల్కి సీక్వెల్ కోసం..

'కల్కి' చిత్రంతో అశ్వత్థామ పాత్రలో మెప్పించారు బిగ్‌బి అమితాబ్‌బచ్చన్. ప్రభాస్ కథానాయకుడిగా నాగ్‌అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన ఈ సోషియో ఫాంటసీ థ్రిల్లర్‌కు దేశవ్యాప్తంగా అద్భుతమైన ఆదరణ దక్కింది. దాంతో సీక్వెల్ గురించి అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే సీక్వెల్‌కు సంబంధించిన కొంత భాగం షూటింగ్ పూర్తయింది. తాజా సమాచారం ప్రకారం మే నెలలో అమితాబ్ బచ్చన్ ఈ సినిమా షూటింగ్‌లో జాయిన్ కాబోతున్నట్లు తెలిసింది. ఇటీవలే కౌన్ బనేగా కరోడ్‌పతి 16వ సీజన్‌ను పూర్తి చేసిన అమితాబ్ ఇక సినిమాలపై దృష్టి పెడుతున్నట్లు తెలిసింది. సీక్వెల్‌లో అమితాబ్ పాత్ర నిడివి ఎక్కువగా ఉంటుందని, ఆయనపై కొన్ని కీలకమైన యాక్షన్ ఘట్టాలు కూడా ఉంటాయని చిత్ర సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. కర్ణుడి పాత్రలో ప్రభాస్, అశ్వత్థామగా అమితాబ్.. ఇద్దరు కలిసి డెవిల్ యాస్కిన్ (కమల్‌హాసన్)పై చేసే పోరాటం సీక్వెల్‌లో హైలైట్‌గా నిలుస్తుందని అంటున్నారు. జూన్ రెండోవారం వరకు అమితాబ్ సీక్వెల్ షూటింగ్‌లో పాల్గొంటారని సమాచారం.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com